వరంగల్ వాయిస్
Evening Daily


సంపుటి : 04 | సంచిక : 331
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
అక్టోబర్ 17, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## సీఎంకు కృతజ్ఞతలు

మామునూరు విమానాశ్రయం అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.90 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 17 నవంబర్ 2024లో రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లు కేటాయించగా అదనం మరో రూ.90 కోట్లు మంజూచు చేయడంతో మొత్తం కేటాయింపులు రూ.295కోట్లకు చేరుకున్నాయి.

**- వరంగల్ వాయిస్, వరంగల్**





# నరకాసుర వధపై చిన్నచూపు

- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నిర్వహణ
- జిల్లా నలుమూలలనుంచి తరలి రానున్న జనం
- 30వేల నుంచి 40వేల మంది వస్తారని అంచనా
- అయినా.. పట్టించుకోని ప్రభుత్వం
- హిందూ పండుగలపై పట్టింపులేని నాయకులు

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఉర్సు గుట్ట ప్రాంతానికి చెందిన కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ప్రాంగణంలో నిర్వహిస్తున్న నరకాసుర వధపై పాలకులు, అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగల్లో దీపావళి ఒకటి. నరకాసుర వధ కార్యక్రమాన్ని తిలకించిన తర్వాతే దీపావళి పండుగ నిర్వహించుకోవాలంటూ పండితులు చెబుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి జనం రాక ప్రతి యేడు పెరుగుతూ వస్తోంది. ఈ నెల 19వ తేదీ ఆదివారం నిర్వహించనున్న నరకాసుర వధ కార్యక్రమానికి 30వేల నుంచి 40వేల మంది జనం వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. అయినప్పటికీ వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయడంలో పాలకులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. మైనార్టీలు నిర్వహించుకునే అతి చిన్న కార్యక్రమాలకు సైతం లక్షల్లో నిధులు కేటాయించి ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం హిందువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే నరకాసుర వధ కార్యక్రమాన్ని విస్మరించడంపై హిందూ సమాజం మండిపడుతోంది. నరకాసుర వధ కార్యక్రమానికి ప్రభుత్వమే అధిక మొత్తంలో నిధులు కేటాయించి దసరా ఉత్సవాలకు ఏమాత్రం తీసిపోని విధంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు2లో..



8లో..



## బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత లేదు

- ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు
- అధికార పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం
- శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి

8లో..



## బంద్ ఫర్ జస్టిస్ విజయవంతం చేద్దాం..

- బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ రాజకీయ డ్రామా
- 18న బంద్ కు సంపూర్ణ మద్దతు
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



## భద్రతా ప్రమాణాలు పాటించాలి

- పండుగను ఆనందమయం చేయాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

# నరకాసుర వధపై.. చిన్నచూపు



- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నిర్వహణ
- జిల్లా నలుమూలలనుంచి తరలి రానున్న జనం
- 30వేల నుంచి 40వేల మంది వస్తారని అంచనా
- అయినా.. పట్టించుకోని ప్రభుత్వం
- హిందూ పండుగలపై పట్టింపులేని నాయకులు

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించు నరకాసుర వధ అనగానే మనందరికి గుర్తుకొచ్చేది ఉర్సు గుట్ట ప్రాంతానికి చెందిన కుడా ప్రాంగణం. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గత 23 సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా నరకాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి 30వేల నుంచి 40వేల మంది హాజరవుతున్నారు. ఏటేటా వీరి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. నరకాసుర వధ జరిగిన తర్వాతే దీపావళి పండుగ నిర్వహించుకోవాలంటూ పండితులు చెబుతున్న నేపథ్యంలో ఇక్కడికి వచ్చే వారి సంఖ్యలో ప్రతి ఏడు పెరుగుతూనే ఉంది.

### గత 23 ఏళ్లుగా..

దీపావళి పర్వదినం సందర్భంగా కరీమాబాద్ ఉర్సుగుట్ట 'కుడా' మైదానంలో గత 23 సంవత్సరాలుగా నరకాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అత్యంత వైభవంగా జరుగుతున్న ఈ ఉత్సవాలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి జనం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా జనంతో కిక్కిరిసిపోతోంది. ప్రతి ఏడు కనీసం 30 వేల మంది ఉత్సవాలకు హాజరవుతున్నట్లు చెప్పుకొంటున్నారు. ఈ యేడు ఆదివారం నరకాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున వీరి సంఖ్య 40వేల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయడంలో ఉత్సవ కమిటీ తలమునకలైంది.

### ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో..

నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాలుగా నరకాసుర వధ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మరుపల్ల గౌతమ్, ఉపాధ్యక్షులు ఆవునూరి రాంమూర్తి, వనం మధు, దూడె బాలకోమురెల్లి, సహాయ కార్యదర్శులుగా వనం కుమార్, ఆవునూరి రామన్న, శెట్టి మోహన్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా అన్న కుమారస్వామి, టంటం నర్సింహ, ఆర్గనైజర్స్ మాటేటి శ్యామ్, కుండె రాజు, ఆవునూరి అయిలేశం, కార్యవర్గ సభ్యులుగా కుడికాల సాంబశివరావు, మరుపల్ల శివ, చింత కుమార్, అంకం రామనాథం, గౌడ రామ్, కొమ్ము రాజు, మంద పవన్, కాటం సతీష్, పోలం రంజిత్, కనుకుంట్ల శివసాయి, దాసరి రాజు, ద్రౌపతి సురేష్, బలభద్ర శివకృష్ణ, గూడూరు బాలాజీలు ఒక కమిటీగా ఏర్పడి నరకాసుర వధ ఉత్సవాలను మనో రంజకంగా నిర్వహించడంలో పాటుపడుతున్నారు.

### ప్రభుత్వమే నిర్వహించాలి..

అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న నరకాసుర వధ కార్యక్రమానికి ప్రభుత్వం నిధులు కేటాయించి నిర్వహించాలన్న వాదన బలంగా వినిపిస్తోంది. హిందువుల అతి ముఖ్యమైన పండుగల్లో దీపావళికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తోపాటు పోలీసులు, గ్రేటర్ వరంగల్ అధికారులు, ఫైర్ తదితర విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు నరకాసుర వధ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది. ఇదే ప్రాంగణంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తే నరకాసుర వధ కార్యక్రమాన్ని తిలకించేందుకు మరింత మంది అచ్చే అవకాశం ఉంది. ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## నరకాసుర వధ తర్వాతే నోములు, వ్రతాలు

- భారీ ఎత్తున ఏర్పాట్లు
- ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నోములు, వ్రతాలు చేసుకునేవారు నరకాసుర వధ ఉత్సవాలను తప్పనిసరిగా తిలకించాలని నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి కోరారు. ఈ నెల 19వ తేదీ ఆదివారం నిర్వహించనున్న నరకాసుర వధ ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉర్సు శ్రీ బీరన్న స్వామి దేవాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ యేడు 58 అడుగుల నరకాసురుడి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అదే విధంగా నాగుపాము, రింగ్, మల్లె పందిరి ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయన్నారు. మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలంకరణ, టెంటు, మైకు, కుర్చీలు, బ్యారికెడ్ లు సమకూర్చుతున్నారని వెల్లడించారు. శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణకు ఏఎస్పీ శుభం ప్రకాష్ పర్యవేక్షణలో మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఇటువంటి దైవిక కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. సాయంత్రం 6 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఉర్సు ప్రతాప్ నగర్ నుంచి శ్రీకృష్ణ సత్యభామ వేషధారణతో డప్పు చప్పుల్లతో బయలుదేరి ప్రాంగణమునకు చేరుకుంటుందన్నారు. ఇట్టి నరకాసుర వధ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ హాజరు కానున్నట్లు తెలిపారు. అదే విధంగా మేయర్ గుండు సుధారాణి, రాజ్యసభ



సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీం, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, భద్రకాళి శేషయ్య, డీసీపీ రాయల ప్రభాకర్, ఏఎస్పీ శుభం ప్రకాష్, ఎంఆర్ఓ ఇక్బాల్, స్థానిక కార్పొరేటర్లు పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో నరకాసుర వధ ప్రతినిధులు కనుకుంట్ల రవి, మరుపల్ల గౌతం, అవునూరి రామ్మూర్తి, వనం మధు, దూడే బాల కొమురెల్లి, వనం కుమార్, శెట్టి మోహన్, అన్న కుమారస్వామి, టం టం నరసింహ, మాటేటి శ్యామ్, కుండే రాజు, ఆవునూరి ఐలేశం, సభ్యులు గౌడ రామ్, కొమ్ము రాజు, కాటం సతీష్, పొలం రంజిత్, ద్రౌపది, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాలు పాటించాలి

**వరంగల్ వాయిస్, క్రైం :** భద్రతా ప్రమాణాలను పాటిస్తూ బాణసంచా విక్రయాలు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ విక్రయదారులకు సూచించారు. దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ కమిషనరేట్ పరిధిలోని బాణా సంచా విక్రయదారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక స మావేశాన్ని నిర్వహించారు. అగ్నిపాపక, పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడూతూ బాణాసంచా విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అనుమతుల కోసం వ్యాపాస్తులు ముందుగా అగ్నిమాపక విభాగం అధికారుల నుంచి ఎన్ఓసీ పొందాల్సి ఉంటుందని, అలాగే వ్యాపారస్తులు స్థల యజమాని నుంచి అనుమతి పత్రాన్ని పొందాలని, ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి కావాలన్నారు. పక్కా భవనవాల్లో వ్యాపారం నిర్వహించుకునేవారు ముందుగా భవనం ఇరుపక్కల ఇంటి యజమానుల అనుమతితో పాటు, భవన బ్లూ ప్రింట్ తోపాటు రూ.800 ప్రభుత్వ బ్యాంక్ చాలానుతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. విక్రయాలు జరిపే ప్రదేశంలో తప్పని సరిగా అగ్ని ప్రమాదాల నివారణకై వినియోగించే ఇసుక, నీరు, ఇతర అగ్ని ప్రమాద నిరోధక సాధనాలు అందుబాటులో ఉంచుకోవాలని, వీలైనంత వరకు వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని ఇరుకు ప్రదేశాల్లో కాకుండా, విశాలమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని సూచించారు. గత అనుభవనాలను దృష్టిలో ఉంచుకుని వ్యాపారస్తులు అప్రమత్తంగా ఉండటమే పోలీసుల ప్రధాన లక్ష్యమని సీపీ పేర్కొన్నారు. ఏలాంటి అనుమతు లేకుండా బాణా సంచా వ్యాపారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తగు జాత్రలు



పాటిస్తూ అనందోత్సల నడుమ దీపావళి పండుగను జరుపుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు షేక్ అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారులు సుదర్శన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, అదనపు డీసీపీ రవి, ఏఎస్పీ శుభంతో పాటు ఏసీపీ జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నర్సింహారావులు, ఇన్స్ స్పెక్టర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ‘విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని అలవర్చుకోవాలి’

■ ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే




**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (ధర్మ కంచ)లో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఇంటర్ ఫస్టియర్‌లో చేరిన విద్యార్థుల కోసం కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి, జిల్లా ఇంచార్జి ఇంటర్మీడియట్ విద్య అధికారి శాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల కుటుంబంలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యార్థులు తమ కలలను సాధించేందుకు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. కళాశాల కేవలం చదువుకే కాకుండా, కొత్త స్నేహాలు, అవకాశాలు ఏర్పరచుకునే ప్రదేశమని గుర్తుచేశారు. కార్యక్రమ అధ్యక్షులు ప్రిన్సిపాల్ పావని కుమారి కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్ల్స్ కాలేజీ ప్రిన్సిపాల్ శీకటి సునంద మాట్లాడుతూ విద్యార్థులు కళలను నెరవేర్చుకోవడానికి ఇది మొదటి అడుగు అని, ఇక్కడ వారు జ్ఞానాన్ని పొందుతారని ఆకాంక్షించారు. కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కల్పించిన ఉచిత అడ్మిషన్లు, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఎప్ సెట్, క్లాట్ క్లాసెస్, స్కాలర్‌షిప్‌లను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఫ్రెషర్స్ డే వేడుకల్లో కల్చరల్ ఇంచార్జి ప్రియదర్శిని ఆధ్వర్యంలో విద్యార్థులు డాన్సలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, స్పోర్ట్స్ ఇంచార్జి మరిపెల్ల రవిప్రసాద్, కళాశాల స్టాఫ్ సెక్రటరీ యెలా శ్రీకాంత్ రెడ్డి, అధ్యాపకులు వేముల శేఖర్, మహమ్మద్ అఫ్జాల్, డాక్టర్ వరుధిని, గోక గణేష్, నాగేందర్, కరుణాకర్, రజిత, ఇశ్రాత్ భాను, ముక్తదిర్, కాపర్తి శ్రీనివాస్, సబిహా బేగం, నీతా, రేఖ, సురేష్, జ్యోతి, ఆఫీస్ సిబ్బంది విష్ణు, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుంకుమేశ్వర స్వామి దేవస్థానం భూమికి ఊరట

## నాలుగు ఎకరాల స్థలం ఆలయానికే చెందుతుందని తీర్పు



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన సుదీర్ఘ భూ వివాదానికి తెరపడింది. సర్వే నెంబరు 991లో దేవస్థానం ప్రక్కనే ఉన్న 4 ఎకరాల 11 గుంటల స్థలం ఆలయానికే చెందుతుందని అడిషనల్ కలెక్టర్, హనుమకొండ ఇటీవల తీర్పు వెలువరించారు. ఈ స్థలం విషయంలో ఆలయ అర్చకులు, భక్తులు, నాయకులు, దేవాదాయ శాఖ సంయుక్తంగా 1982 నుంచే న్యాయ పోరాటం సాగిస్తున్నారు. ఈ వివాదం ఉన్నత న్యాయస్థానం హైకోర్టు వరకు చేరింది. రికార్డులను పరిశీలించిన హైకోర్టు, గత ఆరు నెలల క్రితం, అప్పటివరకు జరిగిన వాదోపవాదాలను పునఃపరిశీలించి న్యాయం వెలువరించాలని అడిషనల్ కలెక్టర్, హనుమకొండను ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్ పలు దఫాలుగా విచారణ జరిపారు. అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, ఈ వివాదాస్పద స్థలం శ్రీకుంకుమేశ్వర స్వామి వారిదేనని తీర్పు ఇవ్వడం జరిగింది. కాగా, 2006 సంవత్సరం నుంచి పరకాల మున్సిపాలిటీ వారు ఈ స్థలాన్ని దేవస్థానం నుంచి లీజుకు తీసుకొని, ఇక్కడ పశువుల సంతను నిర్వహిస్తున్నారు. గత భారాస ప్రభుత్వంలో దేవస్థానం చైర్మన్‌గా వ్యవహరించిన గందే వెంకటేశ్వర్లు, నాలుగు ఎకరాల భూ వ్యవహారంపై పలుసార్లు దేవాదాయ శాఖకు ఫిర్యాదులు చేశారు. దేవస్థానం భూమిలో మున్సిపాలిటీ వారు టెండర్ల ద్వారా సంత నడుపుతున్న విషయంపై నోటీసులు కూడా జారీ చేశారు. ఎట్టకేలకు నేటితో ఈ భూమి కుంకుమేశ్వర స్వామి దేవస్థానానికే చెందుతుందని స్పష్టమైన తీర్పు రావడంతో పరకాల ప్రజలు, భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# ‘బీసీ జేఏసీ’ బంద్‌కు బీజేపీ సంపూర్ణ మద్దతు



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, బీసీ జేఏసీ ఇచ్చిన 18న బంద్‌కు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పిలుపు మేరకు, పరకాల మండల కేంద్రంలో ఈ బంద్‌ను విజయవంతం చేయడానికి బీజేపీ కార్యకర్తలు కృషి చేస్తారని బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరిగే బంద్‌లో వ్యాపారస్తులు, విద్యావంతులు పెద్ద ఎత్తున పాల్గొని, బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. బీసీల సంక్షేమం పట్ల బీజేపీ కట్టుబడి ఉందని నిరంజన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ, “దేశంలో బీసీ ప్రధాని, బీసీ ఉపరాష్ట్రపతిని చేసింది బీజేపీయే. కేంద్రంలో 27 మంది బీసీలను మంత్రులుగా చేసింది కూడా బీజేపీనే” అని గుర్తుచేశారు. అంతేకాక, బీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధ హోదా కల్పించిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. బీసీల సంక్షేమం కోసం కుల గణన చేపట్టి, వారికి సముచిత న్యాయం చేకూర్చేది కూడా బీజేపీ ప్రభుత్వమేనని గాజుల నిరంజన్ ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

# మానవ అక్రమ రవాణాపై అవగాహన



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని ఊరుగొండ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం మానవ అక్రమ రవాణా నివారణ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) శ్యామసుందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఐ శ్యామసుందర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి, చెడు వ్యసనాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలి, చక్కగా చదువుకుంటూ భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలి. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. మానవ అక్రమ రవాణా నివారణ విభాగం సూపర్వైజర్ స్వర్ణలత, మానస, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బేటి పడావో – బేటి బచావో కార్యక్రమం గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# తహసీల్దార్ కార్యాలయ ముట్టడి




**వరంగల్ వాయిస్, దామెర :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ గవాయిపై దాడికి యత్నించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు దామెర మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ముట్టడించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు రాకేష్ కిషోర్, గోవిందు రవికుమార్ మాదిగ ఈ సందర్భంగా మాట్లాడుతూ... జస్టిస్ గవాయిపై దాడికి యత్నించిన వారిపై దేశద్రోహి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామెర మండల ఎమ్మార్పీఎస్ వేల్పుల శ్రీనివాస్ మాదిగ, మండల అధ్యక్షులు గోవిందు రవికుమార్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి కొడకండ్ల శ్రీను మాదిగ, దామెర రాజు మాదిగ, రాజు ఎట్లా కోరమ్మ బీసీ, మాదారపు రతన్, సదరం సంతోష్ లతో పాటు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పొలాల్లో కరెంటు వైర్ల చోరీ




**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో రైతుల వ్యవసాయ విద్యుత్ మోటార్లకు అమర్చిన కరెంటు వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించిన సంఘటన జరిగింది. వరుస దొంగతనాలతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నడికూడ మాటు, ముస్త్యాలపల్లి శివారులో వరి సాగు చేసుకుంటున్న రైతులు ఎర్రం రామకృష్ణారెడ్డి, వీరారెడ్డి, పున్నారెడ్డి, మేకమల్ల స్వామిలు ఈ చోరీకి గురయ్యారు. రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు వారి స్టార్టర్లకు అమర్చిన సుమారు రూ.30 వేల విలువ గల కరెంటు వైర్లను ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతులు తెలిపారు. గతంలో కూడా ఇదే రైతులకు చెందిన వ్యవసాయ మోటార్ల నుంచి కాపర్ వైర్లను దొంగిలించారని రైతులు వాపోయారు. అప్పుడు కష్టనష్టాలకోర్చి మళ్లీ మోటార్లను బిగించుకోగా, ఇప్పుడు కరెంటు వైర్లను దొంగలించడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. వరుస దొంగతనాలతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి, కరెంటు వైర్ల దొంగలను పట్టుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# సాక్షిపై దాడులకు నిరసనగా జర్నలిస్టుల ధర్నా




**జనగామ వాయిస్, జనగామ :** ఆంధ్రప్రదేశ్‌లో సాక్షి మీడియాపై జరుగుతున్న దాడులు, కుట్రలను తిప్పికొట్టే సమయం ఆసన్నమైందని జర్నలిస్టులు ముక్తకంఠంతో స్పష్టం చేశారు. సాక్షి దినపత్రికపై ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న దమనకాండను ప్రతి పాత్రికేయులు ధైర్యంగా ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు. మీడియా స్వేచ్ఛపై జరుగుతున్న ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో శుక్రవారం ఘనంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పట్ల ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో నినాదాలు చేస్తూ తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి, ఐజేయు రాష్ట్ర ప్రతినిధి పార్నంది వెంకటస్వామి, సీనియర్ జర్నలిస్టు కన్నా పరుశురాములు మాట్లాడుతూ నకిలీ మద్యం, అవినీతి, ప్రజా సమస్యలపై వాస్తవాలను వెలుగులోకి తెస్తూ సాక్షి దినపత్రిక ప్రతిరోజూ తమ ప్రజాస్వామ్య బాధ్యతను నిర్వర్తిస్తోందని తెలిపారు. ఇలాంటి ధైర్యవంతమైన జర్నలిజాన్ని అణచివేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కుట్రపూర్వకంగా కేసులు నమోదు చేస్తోందని వారు ఆరోపించారు. “ఇది కేవలం ఒక పత్రికపై దాడి కాదు. మీడియా స్వేచ్ఛపై దాడి,” అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిగెల భిక్షపతి, శేషాద్రి, జమాల్ షరీఫ్, మినుగొండ అశోక్ కుమార్, లక్ష్మణ్, ఎండబట్ల భాస్కర్, హింజ మాధవరావు, శేషత్వం ఆనంద్ కుమార్, వంగ శ్రీకాంత్ రెడ్డి, కొత్తపల్లి కిరణ్ కుమార్, కాసాని ఉపేందర్, బండి శ్రీనివాస్ రెడ్డి, చౌదర్ పల్లి ఉపేందర్, శివశంకర్, తిప్పారాపు ఉపేందరు, భాను, రమేష్, భాస్కర్, కేమెడీ ఉపేందర్, ఓరుగంటి సంతోష్, గణేష్, మనీ, వినయ్, యూసుఫ్, కిషోర్, నేతి ఉపేందర్, గోవర్ధనం వేణుగోపాల్, మోహన్, మనీ, మధు, సలీం, సురేష్, ఆశిష్, సుధాకర్, నరేష్, జయపాల్ రెడ్డి, శంకర్, బాబా, రాజు, సుప్రీం జితేందర్ శ్రీను, ఏజాజుద్దీన్ తదితర జిల్లా జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, రిపోర్టర్లు, ఫొటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణాల కుట్రలను తిప్పి కొట్టాలి

◆ 'బీసీ బంద్'కు సకల జనులు సహకరించాలి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కల్పించిన 42శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ, తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన 'బంద్ ఫర్ జస్టిస్'★★ను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రజలను కోరారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్‌లో జరిగిన బీసీ జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాలో 60శాతం పైగా ఉన్న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9 ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడం బీసీల రాజకీయ ఎదుగుదలకు దోహదపడుతుందని ఆయన అన్నారు. బీసీల ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది అగ్రవర్ణాల వ్యక్తులు హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించడం ద్వారా బీసీల రాజకీయ ఎదుగుదలకు గండి పడిందని వేణుగోపాల్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ ఉద్యమాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. నేటి బంద్‌కు మద్దతు ఇచ్చిన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, టీడీపీ, టీజీఎఫ్ తో పాటు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, గిరిజన సంఘాలు, మావోయిస్టు, అన్ని విద్యార్థి సంఘాలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు, సినిమా హాళ్లు, బ్యాంకులు, చిట్ ఫండ్స్, చిరు వ్యాపారస్థులు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు వంటి రవాణా సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వేణుగోపాల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బంద్‌కు మద్దతుగా 18న ఉదయం 8 గంటలకు కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ వద్ద ఉన్న పూలే విగ్రహం నుంచి టూ, ఫోర్ వీలర్ వెహికల్స్‌తో భారీ ర్యాలీ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో అన్ని రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, కుల సంఘాల, విద్యార్థి సంఘాల నాయకులు, బీసీ మేధావులు, మహిళా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, వైస్ చైర్మన్‌లు దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మల శోభరాణి, కోఆర్డినేటర్ తంగళ్లపెల్లి రమేష్, అరెగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల అమలు నిరంతరంగా సాగే ప్రక్రియ



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆత్మకూర్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఆయన స్వయంగా మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ లబ్ధిదారులు సకాలంలో ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకుని, తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దామెర మండల అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నేరెళ్ల రమణారెడ్డి, లింగమడుగుపల్లె అధ్యక్షులు కౌడగాని ప్రసాద్, నాగయ్యపల్లె ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొన్నె విజేందర్, జినుక అశోక్, గిన్నారపు భాస్కర్, మాదాసి శ్రీను, మాదాసి సుదర్శన్, నాగయ్యపల్లె గ్రామ ఉపసర్పంచ్ పోగుల సుగుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండాల క్రాంతి పాల్గొన్నారు.

## బంద్‌ను విజయవంతం చేయండి



**వరంగల్ వాయిస్, మల్హర్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్‌ను మండల ప్రజలు అందరూ విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్య కోరారు. శుక్రవారం కొయ్యూరు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అమలు కోసం జరిగే ఈ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యా సంస్థలు, వ్యాపార వర్గాలు సంఘీభావం ప్రకటించాయని ఆయన తెలిపారు. "రాజ్యాంగ పరంగా 42 శాతం రిజర్వేషన్లు పొందే వరకు తమ న్యాయ పోరాటం కొనసాగిస్తాం," అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సిద్ది లింగమూర్తి, భాద్రపు సమ్మయ్య, యాదండ్ల గట్టయ్య, మెట్టు రాములు, జంగిడి సమ్మయ్య, అక్కినవేన సుమన్, మాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు వివరాలను సరిచూసుకోవాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** వానాకాలం సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ నమోదు చేసిన పంట వివరాల జాబితాను రైతులు తప్పనిసరిగా సరిచూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి (ఏవో) పోరిక జైసింగ్ కోరారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని క్లస్టర్‌ల వారీగా ఏఈవోలు గ్రామ పంచాయతీల వద్ద పంట నమోదు వివరాల జాబితాను ఉంచారని తెలిపారు. రైతులు తమ పంట వివరాలను ఆ జాబితాలో సరిచూసుకోవాలని, ఏమైనా మార్పులు లేదా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత ఏఈవోలను సంప్రదించాలని సూచించారు. పంట ఉత్పత్తులను అమ్మే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే, రైతులు తమ సర్వే నెంబర్‌లలో వేసుకున్న పంటను నమోదు చేశారో లేదో నిర్ధారించుకోవాలన్నారు. ముఖ్యంగా, పత్తి రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రంలో తమ పంటను అమ్ముకోవాలంటే, ప్రస్తుతం వాడుకలో ఉన్న మొబైల్ నెంబర్‌ను ఏఈవోకు తప్పనిసరిగా తెలియజేయాలని ఆయన కోరారు.

## గాడిపల్లి దేవకమ్మకి డాక్టర్ వివేక్ నివాళి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రముఖ జర్నలిస్ట్ నాయకుల మాతృమూర్తి గాడిపల్లి దేవకమ్మకి నివాళులర్పించేందుకు శుక్రవారం వారి నివాసానికి డీఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ వెళ్లి, కుటుంబాన్ని పరామర్శించారు. టీయూడబ్ల్యూజే–ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, టీయూడబ్ల్యూజే–ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, టీవీ9 రిపోర్టర్ గాడిపల్లి యాదగిరి, టీయూడబ్ల్యూజే–హెచ్143 జిల్లా కోకన్వీనర్, టీవీ5 రిపోర్టర్ గాడిపల్లి శేఖర్ ల మాతృమూర్తి అయిన దేవకమ్మ చిత్రపటానికి డాక్టర్ వివేక్ పుష్పాంజలి ఘటించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. జర్నలిజం వంటి నిబద్ధత గల వృత్తిని ఎంచుకున్న తమ బిడ్డలకు అమ్మగా, మార్గదర్శిగా నిలిచిన దేవకమ్మ గారి ఆత్మకు శాంతి కలగాలని డీఎస్ఎఫ్ఐ పక్షాన కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శలో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, డీఎస్ ఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఎర్ర దిలీప్, శివ వర్మ, ఎల్హెచ్‌పిఎస్ నాయకులు మంగీలాల్ నాయక్, జవహర్ తదితరులు పాల్గొన్నారు. వారు గాడిపల్లి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా పరామర్శించి, ధైర్యం చెప్పారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్** : తెలంగాణ రాష్ట్రంలోని ఎన్‌హెచ్‌ఎం పరిధిలో పనిచేస్తున్న సుమారు 17,514 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 7 నెలల పీఆర్సీ ఏరియర్స్, సెప్టెంబర్ నెల వేతనాన్ని తక్షణమే విడుదల చేయాలని ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏడు నెలల పీఆర్సీ ఏరియర్స్, సెప్టెంబర్ నెల వేతనం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, ప్రత్యక్ష కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేతనాలు చెల్లించాలన్నారు. 104 ఉద్యోగులకు గత 4 నెలల జీతాలు, బస్తీ దవాఖాన ఉద్యోగులకు 5 నెలల జీతాలు వెంటనే చెల్లించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. గత 10 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను వెంటనే చేపట్టాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల సెలవులు మంజూరు చేయాలి. కాంట్రాక్టర్లు పీఎఫ్, ఈఎస్ఐ సకాలంలో జమ చేయడం లేదని, వారిపై చర్యలు తీసుకోవాలని రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్ష మంది ఆరోగ్య ఉద్యోగులు మూడున్నర కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నారని, వారికి న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# బీసీ బంద్‌ను జయప్రదం చేయాలి

◆ దామెరకొండ కొమురయ్య, మాదాసి సురేష్ పిలుపు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నెంబర్ 9ను హైకోర్టు కొట్టివేసినందుకు నిరసనగా ఈనెల 18న తలపెట్టిన బీసీ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి దామెరకొండ కొమురయ్య, ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి వారు బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాయమాటలు చెప్పి బీసీలను మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. కామారెడ్డిలో ప్రకటించినట్లుగా విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో పొందుపరచాలని వారు ప్రభుత్వాలను కోరారు. "బీసీల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కొందరు అగ్రకులాలకు చెందిన వారు చేస్తున్న ప్రయత్నాలను ప్రతి బీసీ తిప్పికొట్టాలి," అని వారు పిలుపునిచ్చారు. బీసీలు చేస్తున్న ఈ న్యాయబద్ధమైన ఉద్యమానికి ప్రజా సంఘాలు, కుల సంఘాలు, దళిత సంఘాలు మద్దతుగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. నేటి బంద్‌లో వ్యాపార వాణిజ్య సముదాయాలతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల కుమార్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గుండెబోయిన భిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నదులూరి రఘు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ, సీనియర్ నాయకుడు అర్షం సుధాకర్ మాదిగ, వివిధ సంఘాల నాయకులు మోరే ఐలయ్య, మాదాసి ఎర్ర సూరయ్య, మాదాసి ప్రభాకర్, నాగారపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో రామలింగేశ్వర స్వామి ఆలయం

◆ సందర్శించిన అర్జునరావు కుతాడి



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండలంలోని కటాక్షపూర్ గ్రామంలోని రాష్ట్ర రక్షిత కట్టడమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ అర్జునరావు కుతాడి శుక్రవారం సందర్శించారు. ఆలయాల ప్రస్తుత స్థితిగతులను పరిశీలించిన అనంతరం, వాటి అభివృద్ధి కోసం పురావస్తు శాఖ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు, పర్యాటకులకు ఆలయాల చరిత్ర తెలియజేసే విధంగా సైన్ బోర్డులు మరియు వివరణాత్మక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ గోడలపై ఉన్న వైట్‌వాష్‌ను వెంటనే రసాయనిక శుద్ధి చేసి, శిల్ప సంపద, చరిత్రను భక్తులు, పర్యాటకులు స్పష్టంగా చూడగలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేవాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, ఈ ఆలయం అభివృద్ధికి కావాల్సిన ఆర్థిక పరమైన అంచనాలను తయారు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపుతామని సంచాలకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంచాలకులతో పాటు ఉపసంచాలకులు డాక్టర్ పి.నాగరాజు, ఎన్.నర్సింగ్ నాయక్, సంచాలకుల పీఏ సాయి కిరణ్, అలాగే అయ్యగారు గందే సంపత్, మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, మండల అధికార ప్రతినిధి ఎం.ఏ. గఫూర్, మారపెల్లి రాజన్న, కమిటీ అధ్యక్షులు నిమ్మల నాగరాజు, ఉపాధ్యక్షులు మత్తి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దేశవతు రాజేందర్, నూతనగంటి సతీష్, ఓన్నాల చిన్ని, వటుకుల రవీందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఆర్డీఎఫ్ విద్యార్థిని ఎంపిక



**వరంగల్ వాయిస్, కల్లెడ :** వరంగల్ జిల్లా పరిధిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్–19 బాలికల వాలీబాల్ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో, కల్లెడ గ్రామంలోని ఆర్డీఎఫ్ వనితా అచ్యుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థిని జి. వెన్నెల ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఈ పోటీలలో... జి. మహేశ్వరి, జి. కళ్యాణి, జి. వెన్నెల (బైపీసీ – I సంవత్సరం), ఎం. శిరీష, వి. యశస్విని (ఎంఎల్టీ – I సంవత్సరం), ఎం. అమృత, పి. సౌమ్య (బైపీసీ – I సంవత్సరం) పాల్గొనగా, వీరిలో జి. వెన్నెల అద్భుత ప్రతిభ కనబరిచి మూడవ స్థానం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ హెడ్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ రాజు, ఏవో సతీష్, అధ్యాపకులు మహేశ్వర్, జయశంకర్, సంతోష్ కుమార్, శ్రీధర్, ధన్య, పీటీ కోకిల, శ్రీలత, సైదులు, గుంశావళి, తిరుమల, ధనలక్ష్మి పాల్గొని విద్యార్థినిని అభినందించారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, నర్మెట :** రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బొమ్మకుర్, మల్కాపేట, మచ్చుపహడ్, గండీరామారం, అమ్మాపురం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తహసీల్దార్ మొహినుద్దీన్, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ లక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పరిధుల యాదయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి భూక్య జయరాం నాయక్, మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, నర్మెట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి బాలంచందర్ గౌడ్, అంగోత్ రవి, వడపల్లి రాజు, నర్మెట గ్రామ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, లాలు, జడల రమేష్, పండ్ల బాలనర్సు, ప్రజ్ఞాపూరం శ్రీధర్, దేవసింగ్, రంగు కొమురయ్య గౌడ్, చందర్, కిషన్ పవన్, మోహన్, తిరుపతి, రామకృష్ణ, అంజయ్య, రాజిరెడ్డి, యాకుబ్, వెంకటేశ్వర్లు, సుదర్శన్, భూపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కనకయ్య, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# బైరి సాంబయ్య మృతిపై కేంద్ర మంత్రి సంతాపం

## కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించిన బండి సంజయ్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కుమార్‌పల్లి ప్రాంతానికి చెందిన మాజీ కౌన్సిలర్ బైరి సాంబయ్య (68) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బైరి సాంబయ్య హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. దివంగత బైరి సాంబయ్య ఉమ్మడి వరంగల్ మున్సిపాలిటీలో ఐదేళ్ల పాటు కౌన్సిలర్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన సతీమణి లక్ష్మి కుమారి ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) 8వ డివిజన్ కార్పొరేటర్‌గా పనిచేస్తున్నారు. వారికి చైతన్య కుమార్, క్రాంతి కుమార్, శ్రావణ్ కుమార్ అనే ముగ్గురు కుమారులు ఉన్నారు. బైరి సాంబయ్య మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, పుర ప్రముఖులు సంతాపం తెలిపారు.

# బీసీల 42శాతం రిజర్వేషన్లు రక్షించుకుందాం

## రాష్ట్ర బంద్‌కు పద్మశాలి సంఘం మద్దతు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఉన్న 42శాతం రిజర్వేషన్లను రక్షించుకోవడమే ప్రధాన ధ్యేయంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపు మేరకు ఈనెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్‌కు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సంపూర్ణ సంఘీభావం తెలుపుతోంది. బీసీల రిజర్వేషన్ల పరిరక్షణ ఉద్యమంలో భాగంగా ఈ బంద్‌కు మద్దతుగా నిర్వహించే కార్ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. "అక్టోబర్ 18న బంద్‌లో పాల్గొందాం... మన రిజర్వేషన్లు సాధించుకుందాం. బంద్ ఫర్ జస్టిస్!" అని పిలుపునిచ్చారు.

# ఆధిపత్య కులాల కుట్రలను అడ్డుకోవాలి

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించేందుకు అడ్డుపడుతున్న ఆధిపత్య కులాల కుట్రలను నిరసిస్తూ శనివారం తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. వెంకట్రాములు మాట్లాడుతూ జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీలు "సకల రంగాలలో మేమెంతో మాకంతా" నినాదంతో పోరాడుతున్న తరుణంలో, రాష్ట్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపిస్తే, మోదీ ప్రభుత్వం ఆమోదించకపోవడం బీసీలను అవమానపరచడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వ జీవో నంబర్ 9పై ఆధిపత్య కులాలవారు హైకోర్టులో పిటిషన్ వేసి అడ్డుకోవడం దుర్మార్గం అని, ఇంకెంతో కాలం వారి కుట్రలు సాగవని హెచ్చరించారు. బీసీ బిల్లులను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చకుండా కేంద్ర ప్రభుత్వం బీసీలకు ద్రోహం తలపెట్టిందన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను బీజేపీ బలపరుస్తూ, కేంద్రంలో వ్యతిరేకించడం బీసీలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలతో కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో విఫలమైందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల సాధనకై బీసీలు ఎంతటి త్యాగాలకైనా సిద్ధపడి పోరాడతారని, శనివారం జరిగే బంద్ కేవలం ఆరంభం మాత్రమేనని, హక్కులు సాధించేదాకా బీసీల పోరాటాలు ఉధృతంగా సాగుతాయని వెంకట్రాములు హెచ్చరించారు. వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు, విద్యార్థులు, యువకులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పాటలతో మానసిక ఒత్తిడిని జయించవచ్చు

## 'లెటస్ సింగ్ టుగెదర్' పోస్టర్ విడుదల



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మధురమైన పాటలు మనసుకు ఆహ్లాదాన్ని ఇవ్వడంతో పాటు మానసిక ఒత్తిడిని జయించడానికి దోహదపడతాయని ప్రముఖ సామాజిక వేత్త, సంగీతాభిమాని నిమ్మల శ్రీనివాస్ అన్నారు. "లెటస్ సింగ్ టుగెదర్" కరోకె క్లబ్ వ్యవస్థాపకులు సన్నీ పుల్లతో కలిసి నిమ్మల శ్రీనివాస్ ఈ ఆదివారం నయీూమ్ నగర్‌లోని వాగ్దేవి కళాశాల ఆడిటోరియంలో జరగనున్న కార్యక్రమ వివరాలతో కూడిన పోస్టర్‌ను పబ్లిక్ గార్డెన్ టౌన్ హాల్లో విడుదల చేశారు. సన్నీ పుల్ల మాట్లాడుతూ సంగీతంలో ఔత్సాహికులైన కళాకారుల ప్రతిభను వెలుగులోకి తేవడమే తమ సంస్థ ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గాయకులు టీవీ రమేష్, మాధవి, రాజు, రెహమాన్, రవీందర్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ కార్మికుల సేవలు గొప్పవి



**వరంగల్ వాయిస్, కొత్తవాడ :** శ్రీ మహాదేవ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటీ, వయోవృద్ధుల సంక్షేమ సంస్థ (కొత్తవాడ, వరంగల్) ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా 22, 23వ డివిజన్‌ల శానిటేషన్ కార్మికులకు ఉచిత బట్టలు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు నన్నెపు సంజీవరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, 23వ డివిజన్ కార్పొరేటర్ ఆడేపు స్వప్న, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరు 100 మంది శానిటేషన్ కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు నేత మాట్లాడుతూ సమాజంలో చిన్న చూపుకు గురవుతున్న శానిటేషన్ వర్కర్లకు పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక్క రోజు చెత్త ఎక్కడికక్కడ ఉంటేనే చికాకు అనిపిస్తుంది. వాడల్లో చెత్త తీయకపోతే ఇళ్లలోకి దుర్గంధం వస్తుంది. అలాంటి పనిని కోడి కుయ్యకముందే నిద్రలేచి మన పరిసరాలను శుభ్రం చేస్తున్న వీరికి బట్టలు పెట్టి సన్మానించడం గొప్ప విషయం," అని ప్రశంసించారు. సొసైటీ కమిటీ వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ అధ్యక్షులు దామెర రాజ్ కమల్, గౌండా శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, కమిటీ కార్యదర్శి ముద్దసాని మల్లిక, ఉపాధ్యక్షులు వలుస వెంకటస్వామి, నందాల చందర్ బాబు, యెలుగం మల్లయ్య, ఎండి దస్తగిరి, జక్కుల సమ్మయ్య, బోయిన సుభద్ర, తోట బాబు రావు, బొల్లు సరోజన, ఆడెపు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లకు పూర్వవైభవం తెస్తాం

◆ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని కాకతీయుల కాలం నాటి ఘనపేశ్వరాలయం (కోటగుళ్లు) సముదాయాన్ని పునరుద్ధరించి, పూర్వ వైభవాన్ని తీసుకొచ్చి భావితరాలకు అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గంట సత్యనారాయణరావు (జి.ఎస్.ఆర్.) తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన రాష్ట్ర పురావస్తు, మ్యూజియంల శాఖ డైరెక్టర్ అర్జునరావుతో కలిసి గణపేశ్వరాలయం, రెడ్డి గుళ్లను సందర్శించారు. ప్రస్తుతం ఈ గుళ్ల అభివృద్ధికి రూ. 55 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీనికి అదనంగా మరో రూ. 25 కోట్లు అవసరం ఉన్నందున, డీపీఆర్ (DPR) తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పాండవుల గుట్టలు, గొడవటంచ, బ్యాగులోని వెంకటేశ్వర స్వామి క్షేత్రాలు, మైలారం గుట్టలకు కూడా నిధులు మంజూరు చేయిస్తామని జీ.ఎస్.ఆర్. హామీ ఇచ్చారు. పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జునరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే జీఎస్ఆర్ సూచనల మేరకు నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీడీ ఇన్‌చార్జి నర్సింగ్ రావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోకు సన్మానం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయంలో నూతన ఎంపీడీవోగా పూర్తి బాధ్యతలు స్వీకరించిన రామ రామకృష్ణకు శుక్రవారం కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఎంపీడీవో రామకృష్ణను సిబ్బంది శాలువాతో సన్మానించి, అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఏఈ ఉదయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సరోజన, ఈసీ రజనీకాంత్, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, నర్సింగం, కుసుమ, స్వప్న, రాధిక, ఫీల్డ్ అసిస్టెంట్ నీరటి రాములు, కార్యాలయ సిబ్బంది గోవిందు నవీన్ కుమార్, దొంతుల రాజేందర్, ప్రకాష్, సాగర్, అభిరాం, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అరుణ ఫర్టిలైజర్స్ సందర్శన

ఎన్ఎఫ్ఎల్ ప్రతినిధులకు రైతుల కృతజ్ఞతలు



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ప్రముఖ ఎరువుల దుకాణం అరుణ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ షాపును శుక్రవారం నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎల్) కంపెనీ ప్రతినిధులు సందర్శించారు. ఎన్ఎఫ్ఎల్ రీజనల్ మేనేజర్ (ఆర్.ఎం.) వంశీకృష్ణ, సేల్స్ ఆఫీసర్ శ్రీధర్ అరుణ ఫర్టిలైజర్‌ను సందర్శించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి యూరియాను సమృద్ధిగా సరఫరా చేస్తున్నందుకు పరకాల నియోజకవర్గ రైతులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎరువుల కంపెనీ ప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిసిన రైతులు, తమకు యూరియాను మరింత అందుబాటులో ఉంచాలని కోరారు. అనంతరం రైతులు ఎన్ఎఫ్ఎల్ ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## 'బంద్ ఫర్ జస్టిస్' పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రవ్యాప్తంగా 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరగనున్న బంద్‌కు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) సంపూర్ణ మద్దతు అందిస్తుందని డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయంలో బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన 'బంద్ ఫర్ జస్టిస్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తడుక సుమన్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్, వైస్ చైర్మన్‌లు దాడి మల్లయ్య యాదవ్, వైద్యం రాజగోపాల్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి ఎల్ఓసీ అందజేత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ మండలం, హౌసింగ్ బోర్డు కాలనీలో నివసిస్తున్న మహమ్మద్ అదీల్ అహ్మద్ కు క్యాన్సర్ చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం లభించింది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 4 లక్షల ఎల్ఓసీ చెక్కును వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శుక్రవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన




**వరంగల్ వాయిస్, దామెర :** మండల ప్రత్యేక అధికారి బాలరాజు శుక్రవారం ఒగ్లాపూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మరియు చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది రమేష్, సబిత పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వరంగల్ వాయిస్, దామెర:** మండలంలోని ఒగ్లాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మేడిపల్లి పుష్పలత కుటుంబాన్ని శుక్రవారం మున్నూరు కాపు సంఘం సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా సంఘం తరపున ఆ కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. పుష్పలత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని సంఘం సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల కోటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ ఆకుల కుమారస్వామి, ముప్పు ధనుంజయ్, ఆకుల రవీందర్, మేడిపల్లి రవీందర్, కనుకుంట్ల దేవేందర్, ఆకుల ఎర్ర కొమురయ్య, చిన్నరాజు, పెద్దరాజు, విజయకుమార్, జీవనరావు, లక్ష్మణరావు, నూనె వెంకట్, వెంకట్రామ్, నర్సయ్య, కనుకుంట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బంద్ కు న్యాయవాదుల మద్దతు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీసీ రిజర్వేషన్ల సాధనకై ఈ నెల 18న తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బీసీ ఐక్యకార్యాచరణ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కోర్టు గేటు ముందు న్యాయవాదులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయంలో భాగంగా బీసీలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్లను ఆధిపత్య కులాలవారు కుట్రపూరితంగా అడ్డుకోవడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తరహాలో, బీసీ రిజర్వేషన్ల సాధనలో కూడా న్యాయవాదులు ముందుంటారని తెలిపారు. రిజర్వేషన్లకు మద్దతుగా శనివారం కోర్టు ముందు ఒకరోజు ధర్నా చేస్తామని, బంద్‌కు సంఘీభావంగా అమరవీరుల స్థూపం నుంmr అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ తీస్తామని ప్రకటించారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పెంపుకు పార్లమెంటులో బిల్లు పెట్టి కేంద్రంలోని బీజేపీ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కుల జనగణన చేపడుతామని చెప్పిన బీజేపీ, నేడు బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. న్యాయవాదులు అంబరీష్ రావు, తీగల జీవన్ గౌడ్, దయాల సుధాకర్, తాళ్ళపల్లి జనార్దన్ గౌడ్, సిరిమల్ల అరుణ, విలాసాగరం సురేందర్ గౌడ్, గునిగంటి శ్రీనివాస్, పూసపల్లి శ్రీనివాస్, కూనూరు రంజిత్ గౌడ్, డేవిడ్, మైదం జయపాల్, సూరం నరసింహారావు, బండారి విక్రమ్, గంధం శివ, గుడిపాటి లక్ష్మి, బీసీ జాక్ వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వడ్లకొండ వేణుగోపాల్, బీసీ సంఘాల నాయకులు బొనగాని యాదగిరి గౌడ్, తమ్మల శోభారాణి, దాడి మల్లయ్య యాదవ్, రఘుపతి పాల్గొన్నారు.

# ఆటో కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలి

• టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.సూర్యం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ మహానగరంలోని ఆటో కార్మికులంతా తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమించాలని టీయూసీఐరాష్ట్ర అధ్యక్షుడు పి.సూర్యం పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండలో అర్షం అశోక్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రేటర్ వరంగల్‌లో ప్రజా రవాణాలో ఆటోలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, ప్రభుత్వ సహాయం లేకుండా ప్రైవేటు ఫైనాన్స్‌లపై ఆధారపడి నడుస్తున్నాయని పి.సూర్యం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నేటికీ అమలు కావడం లేదని విమర్శించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఆటోలలో ప్రయాణించే వారు కరువయ్యారని, దీంతో ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓలా, ఉబర్ సంస్థలు ఆటో డ్రైవర్ల కష్టాన్ని దోచుకుంటున్నాయని, ఓలా, ఉబర్ పేరుతో చట్టవిరుద్ధంగా నడుస్తున్న బైక్‌లపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని పి.సూర్యం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో టి.యు.సి.ఐ. జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు, ఆటో డ్రైవర్లు రుషి కుమార్, కే. శ్రీనివాస్, నక్క మల్లేష్, ఎల్లగొండ కోటి, గుండా అభిలాష్, సింగారపు నాగరాజు, బొమ్మకంటి యుగేందర్, గుర్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# సరదాగా సాగే కథతో ..

## హీరో కిరణ్ అబ్బవరం వెల్లడి

'ఈ సినిమా చేయాలని అనుకున్నప్పుడే దీపావళికి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ఖచ్చితంగా కుటుంబ సభ్యులందరూ కలసి చూసే చిత్రం అవుతుందని నమ్మాం. మేము అనుకున్న దానికంటే సినిమా బాగా వచ్చింది. నన్నూ, మా చిత్ర బృందాన్ని నమ్మండి. ఈ దీపావళి పండుగ 'కె.ర్యాంప్' తో మరింత సరదాగా ఉంటుంది. ఇకపై నా అభిమానులు గర్వపడేలా సినిమాలు చేస్తా' అని హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. కిరణ్ హీరోగా జైన్స్ నాని తెరకెక్కించిన చిత్రమిది. యుక్తి తరేజా కథానాయిక. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బేనర్లపై రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. ఈ నెల 18న విడుదలవుతోన్న సందర్భంగా గురువారం చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా ఇంకా ఆయన మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో రండి కడుపుబ్బా నవ్వించి తీరుతాం అని థియేటర్‌లో ఒక్కొక్కడికి బుర్రపాడు.. గుడ్డలు జారుడే అనేలా సినిమా ఉంటుందన్నారు. టికెట్ డబ్బులు వేస్ట్ అయ్యాయనే మాట రానివ్వమని అన్నారు. జైన్స్ నాని మాట్లాడుతూ 'సినిమా □`లకైమాక్స్‌లో ఒక చిన్న ట్విస్ట్ ఉంటుంది. మంచి సందేశం కూడా ఉంటుంది. అన్ని వాణిజ్య హంగులతో తెరకెక్కించాం. కిరణ్ అబ్బవరం పాత్రచిత్రణ సరికొత్తగా ఉంటుంది. ఇంతకు ముందెన్నడూ చేయని పాత్రను ఈ చిత్రంలో పోషించారు. ప్రచార చిత్రాలతోనే ప్రేక్షకుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. సినిమా కూడా అదే స్థాయిలో ఉంటుంది' అని చెప్పారు. రాజేశ్ దండా మాట్లాడుతూ 'ఈ సినిమాను 47 రోజుల్లో పూర్తి చేశాం. కేరళలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిత్రీకరణ చేశాం. సెట్‌లో ప్రతి రోజూ నవ్వుకున్నాం. సెట్‌లో నవ్వించిన ఏ సినిమా కూడా సక్సెస్ విషయంలో గురి తప్పలేదు. 'కె` ర్యాంప్' కూడా మంచి విజయాన్ని అందుకుంటుంది' అని ఆకాంక్షించారు. సీనియర్ నటుడు వీకే నరేశ్ మాట్లాడుతూ 'ఈ సినిమా చూసిన తర్వాత అందరూ మహేశ్ బాబు, అల్లు అర్జున్, నాని తర్వాత కిరణ్ పేరే చెబుతారు. చేతన్ భరద్వాజ్ మంచి సంగీతం అందించారు. భవిష్యత్తులో జైన్స్ నాని పెద్ద దర్శకుడు అవుతాడు' అని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకులు విజయ్ కనకమేడల, వీఐ ఆనంద్, రామ్ అబ్బరాజు, సుబ్బు, నటుడు సాయికుమార్, హీరోయిన్లు విమలా రామన్, కామ్నా జెఠ్మలానీ, సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ పాల్గొన్నారు.







# దేవిశ్రీప్రసాద్ హీరోగా

## కోడై కూస్తున్న సోషల్ మీడియా

బలగం వేణు నిర్మించనున్న ఎల్లమ్మ సినిమాకు అరుదైన హీరో దొరికాడు. బలగం వంటి సూపర్ సక్సెస్ తర్వాత వేణు ఎల్లమ్మ అనే మరో చిత్రాన్ని తెరకెక్కించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తోండగా ఎడాదిన్నరగా హీరో విషయంలో తర్జన భర్జనలు జరుగుతూ ఉన్నాయి. నాని, నితిన్, శర్వానంద్, నిఖిల్, బెల్లంకొండ శ్రీనివాస్ ఇలా నలుగురైదుగురు పేర్లు తెరమీదకు వచ్చి పోవడం జరిగిపోయాయి. ఇక కథానాయుకల విషయంలోనూ సాయి పల్లవి, కీర్తి సురేశ్‌ల మధ్యే చర్చలు నడుస్తున్నట్లు వార్తలు ఎప్పటినుంచో ఉన్నాయి. అయితే.. తాజాగా ఈ స్థానంలోకి సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ పేరు రావడం సినీ లవర్స్‌ను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో హాల్‌చల్ చేస్తోంది. అంతేగాక ఈ సినిమాకు దేవీనే సంగీతం కూడా అందించనున్నట్లు సమాచారం. ఇప్పటికే డ్యాన్స్, నటనలోనూ దేవీకి అద్భుత ప్రతిభ ఉంది. అయితే ఈ వార్తల విషయంలో ఇప్పటివరకు అధికారిక ప్రకటన అయితే లేదు. మేకర్స్ , దర్శకుడు వేను, దిల్ రాజు, దేవీ శ్రీ ప్రసాద్ స్వయంగా స్పందిస్తే తప్ప ఈ వార్తలపై క్లారిటీ రాదు. ఇదిలాఉంటే.. కుమారి 21ఎఫ్ సినిమా సమయంలో దేవి శ్రీ ప్రసాద్‌ని నా ఎస్వీసీ బ్యానర్ లో సుకుమార్ దర్శకత్వంలో హీరోగా పరిచయం చేస్తాను అని దిల్ రాజు గతంలోనే మాట ఇచ్చాడు. కానీ దశాబ్దం గడిచినా అది ముందుకు పడలేదు. ఇప్పుడు ఈ చిత్రంతో అటు వేణు, ఇటు డీఎస్పీ ఇద్దరిని కలిపి సినిమా తీస్తే దిల్ రాజు ఇచ్చిన మాట కూడా నేరవేరినట్లే అవుతుందని టాక్ వినిపిస్తోంది. అయితే ఎల్లమ్మ సినిమా విషయంలో ఎలాంటి వార్తలు వస్తాయో ఎదురు చూడాలి.

# సరోగసీ నేపథ్యంలో.. 'తెలుసు కదా'




## ఆకట్టుకోలేక మూవీ

'డీజే టిల్లు, టిల్లు స్క్వేర్' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న సిద్ధు జొన్నలగడ్డను 'జాక్' సినిమా రిజల్ట్ నిరాశ పర్చింది. దాంతో కాస్తంత జాగ్రత్త పడుతూ 'తెలుసు కదా' మూవీని చేశాడు. నీరజ కోనను దర్శకురాలిగా పరిచయం చేస్తూ, ఈ మూవీని టీజీ విశ్వప్రసాద్, ఆయన కూతురు కృతి నిర్మించారు. వరుణ్ (సిద్ధు జొన్నలగడ్డ) ఓ అనాధ. అతని స్నేహితుడు అభి (వైవా హర్ష). ఇద్దరూ చిన్నప్పటి నుంచి కలిసే పెరుగుతారు. మొదటి నుండి తనకంటూ ఓ సొంత కుటుంబం ఉండాలని కలలుకంటూ ఉంటాడు సిద్ధు. తన ప్రమేయం లేకుండానే జరిగిన ఓ బ్రేకప్ తర్వాత బుద్ధిగా అంజలి (రాశీఖన్నా)ని పెళ్లి చేసుకుంటాడు వరుణ్. పెళ్ళి అయిన కొన్ని నెలలకే అంజలికి పిల్లలు పుట్టరనే విషయం తెలుస్తుంది. దాంతో సరోగసీ ద్వారా పిల్లలను కనాలని అనుకుంటారు. అందుకోసం రాగ కుమార్ (శ్రీనిధి శెట్టి) అనే డాక్టర్ ముందు కొస్తుంది. వరుణ్, అంజలికి తాను సరోగసీ ద్వారా బిడ్డ కంటానని చెబుతుంది. అందుకు వరుణ్ అంగీకరించాడా? వరుణ్ కూ రాగాకు ముందే పరిచయం ఉందా? ఆ పరిచయాన్ని ఎందుకు వీళ్ళిద్దరూ అంజలి దగ్గర దాచి పెట్టారు? దాని పర్యవసానం ఏమిటీ? అనేది మిగతా కథ. ముక్కోణ ప్రేమకథా చిత్రాలకు కొదవలేదు. ప్రతి యేడాది ఎన్నో అలాంటి సినిమాలు వస్తూనే ఉంటాయి. ఇది అదే తరహా రోమ్ కామ్ మూవీ అయినా... ఇందులో విషయం కాస్తంత భిన్నమైంది. ముక్కోణ ప్రేమకథ కంటే కూడా పెళ్ళైన తర్వాత ఓ యువకుడి జీవితంలో జరిగిన విచిత్రమైన సంఘటనలను బేస్ చేసుకుని సాగే కథ ఇది. కొత్తగా పెళ్ళైన ఓ జంట మధ్యలోకి సరోగసీ మదర్ గా ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ వస్తే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయనే అంశంతో నీరజ కోన ఈ కథను రాసుకున్నారు. ఫస్ట్ హాఫ్ ఆసక్తికరంగా సాగినా... సెకండ్ హాఫ్ లో వరుణ్ నిజాన్ని బయటపెట్టిన తర్వాత మూవీ స్పీడ్ తగ్గిపోయింది. అక్కడ నుండి క్లయిమాక్స్ వరకూ లవ్ అండ్ హేట్ రిలేషన్ లోనే కథంతా సాగింది. ఈ మూడు పాత్రల్లో ఎవరికి వారు... తాము తీసుకున్న నిర్ణయం కరెక్ట్ అనే భావనలో ఉన్నా... థియేటర్లోని ప్రేక్షకుడు మాత్రం ఎవరి పక్షానా నిలబడే పరిస్థితి ఉండదు. నాలుగు పాత్రల చుట్టూనే సినిమా అంతా సాగడం బోర్ కొట్టిస్తుంది. తీవ్రమైన భావోద్వేగాలను పండిరచాల్సి చోట పై పై సన్నివేశాలతో సినిమా సాగిపోయింది. లైఫ్ లో చిల్ అవ్వాలనుకునే కేర్ ఫ్రీ గర్ల్ గా శ్రీనిధి శెట్టి బాగానే చేసింది. రాశీ ఖన్నా పాత్ర హుందాగానే సాగినా సెకండ్ హాఫ్ లోని ట్విస్ట్స్ అండ్ టర్న్ ను ఎక్స్ ప్రెస్ చేయడంలో లోటు కనిపించింది. హీరో స్నేహితుడిగా వైవా హర్ష బాగా చేశాడు. అతని పాత్రే సినిమాలో కొంత రిలీఫ్ ను ఇచ్చింది. మిగిలిన మూడు, నాలుగు పాత్రలు ఇలా వచ్చి అలా వెళ్ళిపోయేవే... ఏ పాత్రకూ ప్రాధాన్యం లేదు.



WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GREATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శుక్రవారం, అక్టోబర్ 17, 2025




# బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత లేదు

- ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు
- అధికార పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం
- శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాంగ్రెస్ పార్టీకి బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని శాసనమండలి ప్రతిపక్షనేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆరోపించారు. అధికార పార్టీ ఉద్దేశపూర్వకంగానే తెలంగాణ బీసీ సమాజాన్ని మోసం చేస్తోందన్నారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ సంఘాలు పిలుపునిచ్చిన తెలంగాణ బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. పార్టీ కార్యానిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ను సైతం బీసీ సంఘాల నేతలు కలిసి మద్దతు కోరారని గుర్తు చేశారు. రేపటి బందును విజయవంతం చేయడంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాపార, ఉద్యోగ, ప్రజానీకం భాగస్వాములు కావాలన్నారు. కుట్రలు, కుతంత్రాలు ద్వారా బీసీ సమాజాన్ని అడ్డుకోవాలని చూస్తే.. మరో తెలంగాణ ఉద్యమంలా బీసీ పోరాటం ఉంటుందని హెచ్చరించారు. బీసీల కుల గణన, జన గణన చేయమని అడుగుతున్నాం.. అదే విధంగా సమాజంలో 60 శాతం ఉన్న బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ అడుగుతున్నాం అన్నారు. స్వతంత్ర భారతావనిలో బీసీ సమాజం బాధ్యతలు మోసింది తప్ప అధికారంలో భాగస్వామ్యం తక్కువే అన్నారు. అన్ని వర్గాల వారు బందుకు తమ మద్దతు ప్రకటించాలన్నారు.

బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. నాడు తెలంగాణ లోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో తొలి స్పీకర్‌గా బీసీ బిడ్డ మధుసూదనాచారికి, మండలి స్పీకర్ గా స్వామిగౌడ్, ప్రభుత్వ చీఫ్ విప్‌గా తనను ఎంపిక చేసి రాజకీయంగా బీసీ నేతలకు సముచిత స్థానం కల్పించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో గ్యారంటీల పేరుతో గారెడీ చేసిందని ఆరోపించారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కారన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగులను, యువతను మోసం చేసిందన్నారు. చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌తో హామీలు ఇచ్చి, కేసీఆర్ అమలు చేసిన దళితబంధు పథకాన్ని నిలిపివేశారన్నారు. మైనార్టీలకు ఈ కాంగ్రెస్ సర్కారులో స్థానమే లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ సర్కారులో మైనార్టీ మంత్రి లేడు.. అదే విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో ఆర్డినెన్స్‌లు, జీవోలు, కోర్టులు, ఢిల్లీలో ధర్నాల పేరుతో బీసీ సమాజాన్ని కాంగ్రెస్ మోసం చేస్తోందన్నారు. బీసీలుగా మేమంతా ఇకపై స్థానిక సంస్థలతో పాటు చట్టసభల్లోనూ రిజర్వేషన్ల కోసం కొట్లాడుతాం అన్నారు. ఓరుగల్లు వేదికగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు మాట్లాడుతూ.. రేపటి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బంద్ ఫర్ జస్టిస్‌ను విజయవంతం చేద్దామన్నారు.

బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ బాధ్యులు, వరంగల్ పశ్చిమన నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సదానందం, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, శోభన్, మాజీ ఎంపీపీ రఘు, మాజీ సర్పంచ్ నరెడ్ల శ్రీధర్, పెరికారి శ్రీధర్ రావు, పానుగంటి శ్రీధర్, మూటిక రాజు యాదవ్, సారిక, పోలపెల్లి రామ్మూర్తి, నీలం సుహాస్, 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, 10వ డివిజన్ అధ్యక్షులు ఎండీ ఖలీల్, 50వ డివిజన్ అధ్యక్షులు కోటేశ్వర్ రావు, తక్కళ్లపల్లి వినీల్ రావు, నాయకులు జానకీరాములు, చాగంటి రమేష్, సంపతి రఘు, బొల్లపెల్లి వీరస్వామి, మహమూద్, కోండ్ర శంకర్, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, గండ్రకోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంత చారి, పస్తం అనిల్ కుమార్, రాసూరి రాజేష్, బొల్లు సందీప్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలకు ఇరవై ఐదేళ్లు

□ బాలల సంరక్షణ అధికారి సౌరం ప్రవీణ్ కుమార్



**వరంగల్ వాయిస్, సంగెం :** నమ్ముకున్న సేవలో కొనసాగుతూ గత రెండున్నర దశాబ్దాలుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ సంస్థలలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో పని చేసి ప్రస్తుతం హనుమకొండ జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం (మిషన్ వాత్సల్య)లో బాలల సంరక్షణ అధికారిగా సేవలు అందిస్తున్నారు సౌరం ప్రవీణ్ కుమార్ (కళాశ్రీ ప్రవీణ్). 16 అక్టోబర్ 2000 సంవత్సరంలో ప్రగతి సేవా సమితి స్వచ్ఛంద సంస్థలో చిరు ఉద్యోగిగా ప్రస్థానం కొనసాగించి, యాక్షన్ ఎయిడ్ ఇండియా ఇంటర్నేషనల్, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్, భారత గ్రామ నవ నిర్మాణ సంస్థ, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, భోరుకా చారిటబుల్ ట్రస్ట్, సాథీ ఇంటర్నేషనల్ లాంటి స్వచ్ఛంద సంస్థలలో హెచ్ఐవీ ఎయిడ్స్ నిర్మూలన, వీధి బాలల సంరక్షణ, తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, సమాచార హక్కు చట్టం– 2005, సుపరిపాలనపై గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ రకాల సేవలను పదిహేను సంవత్సరాల పాటు అందించడం హర్షించదగిన విషయం. తన విద్యార్హతలు, క్షేత్ర స్థాయి అనుభవాలను, సామర్థ్యాలతో బాలలకు మరిన్ని సేవా కార్యక్రమాలను అందించాలనే లక్ష్యంతో జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని 10 వ సంవత్సరంలోకి అడుగు పెట్టాడు. వరంగల్ జిల్లా సంగెం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన సౌరం ప్రవీణ్ కుమార్ (కళాశ్రీ ప్రవీణ్) భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించి, వృత్తిపరంగా బాలల పరిరక్షణ విభాగ సేవా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి బాలల స్నేహ పూర్వక సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆశిద్దాం.

## 15 సంవత్సరాల లోపు పిల్లలకు..

# ఉచిత కన్సల్టేషన్, శస్త్రచికిత్స

□ వాసన్ ఐ కేర్ హాస్పిటల్ లో దీపావళి ప్రత్యేక కార్యక్రమం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని వాసన్ ఐ కేర్ హాస్పిటల్ లో 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత కన్సల్టేషన్, శస్త్రచికిత్సలు అందించనున్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. అక్టోబర్ 15 నుంచి 24 వరకు పటాకుల వల్ల కలిగిన కంటి గాయాలకు ఉచిత కన్సల్టేషన్, అవసరమైన శస్త్రచికిత్సలు ఉచితంగా అందించబడతాయని పేర్కొన్నారు. ఈ సేవలు వసన్ ఐ కేర్ యొక్క అన్ని బ్రాంచీలలో అందుబాటులో ఉంటాయన్నారు. రోగుల నుంచి ఫార్మసీ, అనస్తీషియా, ఆప్టికల్ సేవల ఖర్చులు మాత్రమే వసూలు చేయనున్నట్లు వెల్లడించారు. మిగతా వైద్య సేవలు ఉచితం అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డా. సర్దార్ ఖాన్ సర్జన్, డా. రాజ్ కుమార్, డా. వెంకట్ రామ్ నరసయ్య మరియు వాసన్ ఐ కేర్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# బంద్ ఫర్ జస్టిస్ విజయవంతం చేద్దాం

- బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ రాజకీయ డ్రామా
- 18న బంద్ కు సంపూర్ణ మద్దతు
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు శనివారం 18న బీసీ బంద్ ఫర్ జస్టిస్ ని విజయవంతం చేయాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పిలుపునిచ్చారు. వరంగల్ నగర బీజేపీ కార్యాలయంలో బీసీల ఐక్యతకై ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. బలహీనవర్గాలకు చట్టసభల్లో రిజర్వేషన్లు లేకపోగా, స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్లు తగ్గడం, రిజర్వేషన్లను కాపాడుకోలేకపోవటం వలన బీసీలకు రాజకీయ అవకాశాలు దక్కటంలో అన్యాయం జరిగిందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుపై చిత్తశుద్ధి లేదని, దీనికి కోర్టు తీర్పు నిదర్శనమన్నారు. బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ ఆశల పల్లకిలో ఊరేగించిందని, ఏమీ కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకే కుట్ర పన్నిందన్నారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి, రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అప్పటి వరకు బీసీల పక్షాన తాముండి పోరాడుతామని వెల్లడించారు. స్థానిక సంస్థల్లో గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే, 2019లో 23 శాతానికి కుదించారని, రిజర్వేషన్ల విషయంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినప్పటికీ, చట్టాలను అడ్డంపెట్టి రిజర్వేషన్లకి అడ్డు పడటం అంటే సామాజిక న్యాయానికి, సహజ న్యాయానికి అడ్డుపడటమే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టకుండా, పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా చట్టపరంగా రిజర్వేషన్లు సాధించే ప్రయత్నాలు చేయాలని, రిజర్వేషన్ల సాధనకి సహకరించాలని డిమాండ్ చేసారు.

రేపు 18 న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ కి విద్యా సంస్థలు, కళాశాలలు, వ్యాపార రంగాలు, అన్ని వర్గాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మాజీ జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ గజ్జెల శ్రీరాములు, జిల్లా ఓబీసీ అధ్యక్షులు కందిమల్ల మహేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, కరీమాబాద్ మండల అధ్యక్షులు బోరిగం నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com